**అడల్ట్స్ ఓన్లీ కథ A**

# ఓ కన్నేసి వుంచండి

పి. సుభాషిణి

''చూడండీ! మరీ అలా ఏ పని చేస్తుంటే అందులో లీనమయి పోవడం కాదు. పరిసరాలను పట్టించుకుంటూ వుండాలి. కొందరి మీద ఓ కన్నేసి వుంచాలి... అర్థమయిందా?!'' కుర్చీ దగ్గరగా వచ్చి చెవిలో చిరాకుగా గొణుగుతున్నట్టుగా పలికింది నీలాంబరి.

ప్రసాద్ పేపర్‌లోంచి తీరిగ్గా తలెత్తి చూసాడు. ''ఆ చెప్పేదేదో సూటిగా చెప్పొచ్చు కదా! ఈ డొంక తిరుగుడు మాటలెందుకు!?... నువ్వు ఏం చెపుతున్నావో, ఎవరి గురించి చెపుతున్నావో నాకు ఒక్కముక్క కూడా అర్థం కావడం లేదు.''

నీలాంబరి భర్త చేతిలోని పేపరును ఇంచుమించు లాక్కున్నంత పని చేసి, దాన్ని టీపాయ్ మీద పడేసింది. తను పక్కనున్న కుర్చీలో కూర్చుంటూ కొద్దిగా ముందుకు వంగింది. ''నేను చెప్పేది ఎప్పుడు మాత్రం, ఏం అర్థమయి ఏడ్చిందిలేండి. నా ఏడుపు నాదే. మీ లోకం మీదే...''


''సరే! చెప్పేదేదో కాస్త అర్థమయ్యేలా చెప్పు'' ఆమెకు కోపం వస్తే రెండుమూడు రోజుల వరకూ ఏదో సాకుతో గొణుగుతూనే వుంటుందని అతడికి తెలుసు. అందుకే ఆమె ఏం చెప్పినా కనీసం వినడమో- లేదా విన్నట్టు నటించడమో చేస్తుంటాడు.

నీలాంబరి తన ముఖాన్ని, ప్రసాద్ ముఖానికి పక్కగా తీసుకొచ్చింది. ఆమె అలా చేస్తుంటే అతడు అనుకున్నాడు. 'ఇదేమిటి? దీనికి ఈ వేళలో మూడ్ వచ్చిందా ఏమిటి?...' అంతలోనే 'ఆc... అర్థరాత్రి సరసానికి ఒప్పుకోవడమే అంతంతమాత్రం. ఇక పట్టపగలు అందులోనూ తనంతట తానే దగ్గరకు రావడమేమిటి, తన భ్రమ కాకపోతే?!...' అనిపించింది.

అతడు ఆ ఆలోచనల్లో వుండగానే చెవి ప్రక్కనే వినిపించింది. ''మన కొత్త పనిమనిషిని చూసారా?''

ప్రసాద్ తల తిప్పి భార్య కళ్లల్లోకి చూసాడు. చూపులు మరల్చుకుని బెడ్‌రూమ్‌లోకి చూస్తే కనిపించింది. ఆమె నడుము వంచి తడి బట్టలతో ఇల్లు తుడుస్తోంది.

కిందికి



వంగడం వలన కాబోలు పైట జారి, దాచుకున్న 'ఎద సంపద' దోచుకోమన్నట్టుగా కవ్విస్తూ కనిపిస్తోంది.

అప్పటివరకూ అతడు పరీక్షగా చూడలేదు. ఇదిగో... ఇప్పుడే తొలిసారి ఆమెకేసి చూడడం. ఇంకా ముఖం స్పష్టంగా కనిపించడం లేదు.

అతడు ఆమెకేసి చూస్తూనే అప్రయత్నంగానే ''ఆఁ... చూసాను'' అన్నాడు.

భర్తను గమనించకపోవడం వల్ల అతడికి నేత్రానంద దృశ్యం కనిపిస్తుందని తెలియని నీలాంబరి పలికింది. ''ఈ పనిమనిషి నిన్ననే మనింట్లో పనిలో చేరింది.''

''అయితే?''

''మంచి పనిమనిషి దొరకడం మహాకష్టం. దొరికిన పనిమనిషి ఎలాంటిదో మనకు తెలియదు. మంచీ, చెడు తెలిసేవరకూ మనమే కాస్త కనిపెట్టుకుని వుండాలి. తనే పని చేస్తున్నా ఓ కన్నేసి వుంచాలి'' చెప్పాల్సింది చెప్పేసినట్టు చెవి పక్కనుండి ముఖం తీసి, అతడి కళ్లల్లోకి చూసింది.

ప్రసాద్ అన్నాడు. ''అర్థమయింది.''

''ఏమర్థమయింది?''

''కొత్త పనిమనిషి ఇంట్లోకొచ్చినప్పుడు ఇంటి ఇల్లాలే కాదు, ఇంటాయన కూడా పనిమనిషి మీద ఓ కన్నేసి వుంచాలి. అంతేకదా!'' అతడు నవ్వాడు.

నీలాంబరి కూడా సన్నగా నవ్వి ''హమ్మయ్య! మట్టిబుర్రకు కాస్తయినా అర్థమయింది'' అని నెత్తిన మొట్టి వంటగదిలోకి వెళ్లిపోయింది.

ప్రసాద్ భార్య వెళ్లిన దిక్కుకేసి కొద్ది క్షణాలు చూసాక, తల తిప్పి బెడ్‌రూమ్‌లోకి చూసాడు.

అప్పుడే ఆమె తలెత్తింది.

అందమయిన ముఖమే! వయసు తాలూకు మెరుపు ఆకర్షణీయంగానే వుంది. వంపుసొంపులు, రెచ్చగొట్టడానికి, రెచ్చిపోతే తట్టుకోవడానికి అనుకూలంగానే వున్నాయి. ఆమె మేని రంగు బంగారం కాకపోవచ్చేమోగానీ, నలుపులోనూ నాజూకుతనం లేదా!?...

అతడు ఆ రాత్రి భోంచేసేప్పుడు యధాలాపంగా అడిగినట్టు, చాలా క్యూరియాసిటీగా ప్రశ్నించాడు. ''...అవునూ! ఇంతకీ మన పనిమనిషి పేరేమిటి?''

''లలిత''

★ ★ ★

ప్రసాద్, నీలాంబరిలకు పెళ్లయి ఏడేళ్లయింది. ఓ పాప... పాప వయసు ఐదేళ్లు.

నీలాంబరి సెక్రటేరియెట్‌లో ఉద్యోగం చేస్తోంది. తను ప్రతిరోజూ ఉదయం తొమ్మిదిన్నరకంతా ఇంట్లోంచి బయటపడుతుంది. అంతకు అర్ధగంట ముందే పాపను తయారుచేసి స్కూలుకి పంపేస్తుంది.

ప్రసాద్ ఓ తెలుగు టీవీ చానల్‌లో గ్రాఫిక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాడు. అతడికి ఓ వారం డే డ్యూటీ వుంటే, మరో వారం నైట్ డ్యూటీ వుంటుంది. నైట్ డ్యూటీ చేసి వచ్చినరోజు అతడు పగలంతా ఇంట్లోనే వుంటుంటాడు.

అందువల్లే ఓ వారం ఏదోలా సర్దుకుని, అతడు ఇంట్లో వుండే వారం రోజులూ పనిమనిషిని మధ్యాహ్నమే వచ్చేసి పని చూసుకుని వెళ్లమని చెపుతుంది నీలాంబరి. పనిమనిషి ఇంటికొచ్చినప్పుడు ప్రత్యేకించి 'ఓ కన్నేసి వుంచమని' నొక్కి మీరీ చెప్పి ఆఫీసుకు వెళ్తుంది ఆమె.

ప్రసాద్ మొదట భార్య మాటలను అంతగా పట్టించుకోలేదు. కానీ ఆ తర్వాత ఒకటీ, రెండుసార్లు యధాలాపంగా లలితకేసి చూసినప్పుడు ఆమె పిక్కల పైదాకా చీర పైకెత్తి పట్టి బాత్‌రూమ్‌లో కూర్చుని బట్టలుతుకుతూనో, నడుము వంచి ఇల్లు తుడుస్తూనో కనిపించింది. ఆ సమయంలో ఆమె పిక్కల పైనున్న నునుపుదనం, నడుము వంపులోని ముడత మరీ, మరీ చూడాలనిపించేవిధంగా వుండేవి. పరిశీలన మరింతా పెరిగింది.

అప్పుడే అతడికి మనసంతా ఎటో వెళ్లిపోయేది. వెచ్చని ఊహలు తనువును వేడెక్కించేవి. పెళ్లయిన ఏడేళ్లకు మగాడికి 'సెవెన్ ఇయర్స్ ఇచ్' మొదలవుతుందట. అతడి మనసు వెరైటీ కోరుకుంటుంది. పర స్త్రీ ధ్యాస ఎక్కువవుతుంది. అవకాశం దొరికితే తప్పు చేయాలనే అనిపిస్తుంది.

ప్రసాద్ కూడా అలాంటి సాధారణ మానవుడే! నిజానికి అతడికి ఇచ్ మొదలయినా దాన్ని అతడు గుర్తించి వుండి వుండేవాడు కాదుగానీ, నీలాంబరి ఓ కన్నేసి వుంచండి అన్నాక పరిశీలనలోంచి పరవశం వైపు ఆలోచనలు రావడం మొదలయ్యాయి. ఆ విషయాన్ని అతడూ గుర్తించాడు.

క్రమంగా అతడు లలిత వచ్చేవేళకు తన అన్ని పనులూ ముగించుకుని వచ్చి హాల్లో కూర్చుని ఆమెను పరిశీలించడమే పనిగా పెట్టుకునే స్థితికి వచ్చేసాడు.

మొదట గమనించకపోయినా, రోజులు గడిచేకొద్దీ లలితకు అతడి చూపుల విషయం అర్థమయింది. అప్ప



## రూమర్స్‌కి తెర

**జాన్‌తో నీ వ్యవహారం ఎంతవరకూ వచ్చింది? మీ పెళ్ళెప్పుడు? అంటే బిపాషా నవ్వుతోంది. ఇండస్ట్రీలో కొచ్చిన కొత్తలో జాన్‌తో నాకు లింక్ పెట్టారు. నేను నవ్వి ఊరుకోవడం తప్ప ఎలాంటి కామెంట్స్ చేయలేదు. జాన్‌ని నేను పెళ్లి చేసుకుంటాను. కానీ అది ఎప్పుడో అప్పుడే చెప్పలేను. మేమిద్దరం మంచి ఫ్రెండ్స్. మా జీవితం గురించి మేం ఆలోచించుకుని నిర్ణయం తీసుకోగలం. ఇండస్ట్రీలో రూమర్లు కామనే. అలాంటి వాటిని పట్టించుకోకుంటే మనకేం కాదు' అని తన వైఖరిని చెబుతోంది బెంగాలీ బేబీ బిపాషా.**

టినుండి ఆమె కొద్దిగా బట్టలు సర్దుకుని కూర్చోవడం మొదలుపెట్టింది. కాని చూపులు బాణాలు కదా! అవి గుండెలనే చీల్చివేస్తాయి. ఇక బట్టల అడ్డు తొలగించుకుని స్వస్వరూప ఊహాచిత్రాన్ని ముందు నిలపడానికి పెద్ద కష్టం కాబోదు.

చూపుల తాకిడిని తట్టుకోవడం మొదట్లో కాస్త కష్టంగానే వుంటుంది. అందువల్లే లలిత ఓ రోజు నీలాంబరితో ఆ విషయమే చెప్పింది. ''అమ్మగారూ! అయ్యగారు నాకేసి అదోలా చూస్తున్నారండీ''

పనిమనిషి మాటలు వినగానే నీలాంబరికి కోపం వచ్చేసింది. డ్యూటీ నుండి తెల్లారి అతడు తిరిగి రాగానే గుమ్మంలోనే పట్టుకుని అడిగేసింది. ''ఏంటీ?... పనిమనిషికేసి అదే పనిగా చూస్తున్నారట.''

ఆమె నోటి వెంట ఆ ప్రశ్న విని అతడు మొదట కంగారుపడిన మాట వాస్తవమేగానీ, అంతలోనే సర్దుకుని, సీరియస్‌గానే అన్నాడు. ''నువ్వేగా పనిమనిషి మీద ఓ కన్నేసి వుంచమని చెప్పింది.''

నీలాంబరి కనుబొమలు ముడివడ్డాయి. ''అంటే?''

''ఆ మనిషి ఎలాంటిదో తెలియదు. ఇంట్లో విలువయిన వస్తువులు చాలా వున్నాయి. అందులోనూ నువ్వూ- ఓ కన్నేసి వుంచండీ అన్నావు కాబట్టే నేనూ తనను పరిశీలనగా చూస్తున్నాను. నేను చూస్తున్నాను కాబట్టే తనకి కోపం వచ్చినట్టుంది.''

భర్త మాటలలో కొంచెం నిజం వున్నట్టుగా అనిపించింది నీలాంబరికి. అవునూ! తనేగా పనిమనిషి మీద ఓ కన్నేసి వుంచమని చెప్పింది. తన భర్త లలిత కేసి అదే పనిగా చూస్తే తప్పేంటి? నిజానికి ఇంట్లో వున్నప్పుడు ఆయన డ్యూటీ అదే కదా! ఆయన తన డ్యూటీ సక్రమంగా చేస్తున్నందుకు ఆనందించాలి గానీ, ఇలా అడిగేయడమేమిటి?... అందుకే ఆమె సిన్సియర్‌గా పలికింది.

''సారీ అండీ!''

''ఇట్సాల్‌రైట్''

ప్రసాద్‌కు నీలాంబరి 'వీక్ పాయింట్' అర్థమయింది. అతడికి మరికాస్త ధైర్యమొచ్చేసింది.

మర్నాటినుండి అతడు లలితకేసి పరిశీలనగా చూడటమే కాదు, ఆమె తనవైపు చూసినపుడు చిలిపిగా నవ్వడమూ చేయసాగాడు.

లలితకు మొదట అతడి చూపులు కాస్త ఇబ్బందికరంగా అనిపించాయి. రోజులు గడిచేకొద్దీ ఆ చూపులు అలవాటయ్యి, దగ్గరయ్యాయి. అందులోనూ అతడి చూపుల గురించి నీలాంబరికి చెప్పినా పట్టించుకోకపోవడమూ కొంత ప్రభావం చూపింది. కొంతమంది ఆడవాళ్లు ఇంటి ఇల్లాలి గురించి భయపడుతూ, ఆలోచిస్తారు. ఆ వైపు నుండి ప్రమాదం తక్కువని తెలిస్తే ముందడుగు వేయడం కొంత సులభం అవుతుంది. పైగా ఆమె వయసు ఇరవై ఆరు. ఆర్నెల్లక్రితమే భర్త ఆమెను వదిలి, మరో ఆడదాన్ని తీసుకుని ఎటో వెళ్లిపోయాడు.

అన్నివిధాలా అనుకూలంగా 'వయసు తాపం' తీరే దారి కనిపించడంతో లలిత మరొక్క అడుగు ముందుకేసింది. ప్రసాద్ నవ్వులకు బదులుగా నవ్వులు రువ్వసాగింది. దాంతో ఆమె మనసులోని మాట అతడికి తెలిసిపోయింది.

అందువల్లే ఓ రోజు- ఆమె సింక్ దగ్గర అంట్లగిన్నెలు తోముతుంటే, ప్రసాద్ మెల్లగా అడుగులో అడుగులేసుకుంటూ వెళ్లి వెనుక నుండి నడుమును పట్టేసుకున్నాడు. ఆ రోజు కథ క్లైమాక్స్‌కి రాబోతుందని ముందునుండి ఊహిస్తూ వుండడంతో, లలిత పెద్దగా కంగారుపడలేదు. చేతిలోని గిన్నె సింక్‌లో పడేసి, ట్యాప్ ఆన్ చేసి చెయ్యి కడుక్కున్నాక, తన చేతులతో అతడి రెండు చేతులు పట్టుకుని విదిలించుకోవడానికి ప్రయత్నిస్తూ పలికింది. ''వదలండీ... వదలండంటుంటే...''

'వదలను... నిన్నీరోజు అసలు వదల్ను...'' అన్నాడు తమకంగా.

ఆమె ఈసారీ సీరియస్‌గా కాకుండా, కాస్త నవ్వుతూనే అంది. ''మీరలా చేస్తే సాయంత్రం మీ ఆవిడకు చెప్పేస్తా.''

''చెప్పేసుకో. నాకయితే ఏమాత్రం భయం లేదు. ఎందుకో తెలుసా?... తనే నీమీద ఓ కన్నేసి వుంచమని చెప్పింది పిచ్చిమొహం. మగాడు ఆడదాని మీద కన్నేసి పరిశీలించడం మొదలుపెడితే పర్యవసానాలు ఎలా వుంటాయో తనకు తెలియదు. ఇప్పుడు నువ్వేం చెప్పినా తను నమ్మదు. కన్నేసి వుంచానని నువ్వే తనకు అబద్ధాలు చెపుతున్నావని అనుకుంటుంది'' అప్పటికే అతడి చుబుకం ఆమె భుజాల మీద వాలింది. పెదాలు మెడ వంపును తడి చేస్తున్నాయి.

ఆ స్పర్శ, జరుగుతున్న అల్లరి అప్పటికే ఆమె మూడ్‌ని మార్చేసాయి. నరాలలో ప్రకంపనలు మొదలై, శరీరంలోని అణువణువూ అతడికి అనుకూలంగా మారసాగింది. అలాంటి స్థితిలో కూడా ఆమె అంది. ''అయితే మీకిప్పుడు ఏ భయమూ లేదంటారు.''

''పెళ్లయిన మగాడికి ముఖ్యంగా వుండాల్సిన భార్య భయం అస్సల్లేదు.''

ఆమె తమకంగా మూలిగి ''...ఏయ్!... ఏం చేస్తున్నారు?... గిన్నెలు కడగనివ్వండి...'' అన్నదే గానీ, అతడిని వదిలించుకునే ప్రయత్నం మాత్రం చేయలేదు.

''ఇప్పుడు నువ్విక ఏ పనీ చేయడానికి వీలులేదు. మనిద్దరం కలసి చేసే పని ఒకటుంది'' అంటూనే, ఆమెను రెండు చేతుల మధ్య ఇరికించి గాల్లోకి లేపి బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లిపోయాడు.

బెడ్‌రూమ్‌కి అటాచ్‌డ్ బాత్‌రూమ్ కూడా వుంది.

★ ★ ★

లలిత, ప్రసాద్‌లు కలసి ఎంజాయ్ చేయడం మొదలుపెట్టిన నెల తర్వాత నీలాంబరికి అనుమానం వచ్చింది. రెండు నెలల తర్వాత అనుమానం బలపడింది. మూడో నెలలో ప్లాన్ చేసి ఇద్దరినీ రెడ్ హేండెడ్‌గా పట్టుకుంది. వెంటనే లలితను పనిలోంచి తీసేసింది. మగాడు తప్పు చేసినా ఆడది అంత సులభంగా అతడిని దూరం చేసుకోదు. అలాంటి తప్పు వలన తనకు కలిగిన కోపం, బాధ, కసిని ప్రదర్శిస్తుంది. అందుకే ఆమె పదిరోజుల వరకూ అతడిని దగ్గరకు రానివ్వలేదు. తనూ మాట్లాడలేదు.

చివరికి ఓ రోజు అతడు ఆమెను బతిమాలుకుంటూ చెప్పాడు. ''ఏదో పొరపాటయిపోయిందోయ్ నీలూ!... ఆమెను అలా ఓ కన్నేసి వుంచి చూడడం వలన, ఓ బలహీన క్షణం బలయిపోయాను... సారీ!... ఇంకెప్పుడూ ఇలాంటి తప్పు చేయను...''

నీలాంబరికి కూడా ఆ తప్పులో తనకూ కొంత భాగం వున్నట్టుగా అనిపించింది. 'ఆడా మగా అదే పనిగా చూడడం వలన ఏదో సమయంలో చూపులు లాగేస్తాయి. చూపులతో పాటు కళ్లెం లేని మనసూ మరేదో కావాలనుకుంటుంది. మనసు మారితే శరీరమూ అదుపు తప్పుతుంది. శరీరం అదుపు తప్పితే జరిగేది అదే కదా!... మరి చూపులు లాగేసేలా 'ఓ కన్నేసి వుంచండీ' అన్న పాపం తనదే. కాబట్టే... ఇందులో ఆయన తప్పు మాత్రమేముందీ?...'

స్త్రీ సహజ క్షమాగుణం ఆమెలో కలగడంతో ఆప్యాయంగా అతడి తలను తన గుండెలకు దగ్గరగా తీసుకుని చెప్పింది. ''సర్లేండి! జరిగిందేదో జరిగిపోయింది. ఇకమాత్రం అలాంటి తప్పు చేయకండేం?''

ఆమెలోని మార్పుకు లోలోపల సంతోషిస్తూ, ఆ సంతోషం బయట పడకుండా జాగ్రత్తపడుతూ ''తెలిసో, తెలియకో ఒక్కసారి తప్పు చేస్తారేగానీ, అదే పనిగా తప్పులు చేస్తూ వుంటారేంటీ?... నేనింకెప్పుడూ తప్పు చేయను సరేనా!'' అన్నాడు.

నీలాంబరి దీర్ఘంగా నిశ్వసించాక పలికింది. ''మనిద్దరం ఉద్యోగులం... మనకు ఇంటి పనికి పనిమనిషి వుండడం చాలా అవసరం. కాబట్టి మరో పనిమనిషిని మాట్లాడాను. తను రేపటినుండి పనికి వస్తుంది...''

ప్రసాద్ యధాలాపంగా అన్నాడు. ''ఆ పనిమనిషి మీద కూడా ఓ కన్నేసి వుంచనా?''

''అది మీ ఇష్టం.''

ఆ మర్నాడు పనిమనిషి రాక కోసం అతడి కన్నులు ఆత్రంగా ఎదురు చూడసాగాయి.

పనిమనిషి వచ్చింది.

ఆమెను చూడగానే ప్రసాద్ నీరసపడిపోయాడు.

ఆ పనిమనిషికి ఓ అరవై ఏళ్లుంటాయి అంతే.

☆